# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

మంగళవారం 20 జూన్ 2023
TUESDAY, JUNE 20, 2023

NAGARKURNOOL

పేజీలు : 12
PAGES


## ఆర్డీఎస్‌కు 5.374 టీఎంసీలు

- కేసీ కెనాల్‌కు 8.255 టీఎంసీల కేటాయింపు
- టీబీ డ్యాంకు 175 టీఎంసీలు వస్తాయని అంచనా
- తుంగభద్ర బోర్డు సమావేశంలో నిర్ణయం

8



ఆర్డీఎస్ ఆనకట్ట నుంచి దిగువకు పారుతున్న వరద (ఫైల్)



శిల్పారామంలో మొక్కనాటి నీళ్లు పోస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# హరిత శోభితం

ఉమ్మడి జిల్లాలో పచ్చని పండుగ అంబరాన్నంటింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన హరితోత్సవం ఊరూరా ఉత్సాహంగా సాగింది. మహిళలు బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులు వేసిన రంగవల్లులు అలరించాయి. పలు ప్రాంతాల్లో సామూహికంగా మొక్కలు నాటారు. ఎమ్మెల్యేలు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కదలివచ్చి భాగస్వాములయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామం ఆవరణలో, జడ్చర్ల సమీపంలోని పోలీస్ శిక్షణా కేంద్రంలో జరిగిన వేడుకకు ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరవ్వగా.. పెద్దమందడి పోలీస్‌స్టేషన్ ఆవరణలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.

*- నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, జూన్ 19*

- ఉమ్మడి జిల్లాలో ఆకుపచ్చని పండుగ
- ఊరూరా ఉత్సాహంగా నాటిన మొక్కలు
- బతుకమ్మలతో మహిళల ఊరేగింపు
- పాఠశాలల్లో అలరించిన రంగవల్లులు
- భాగస్వాములైన ఎమ్మెల్యేలు, అధికారులు
- మొక్కలు నాటిన మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్



పెద్దమందడి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కనాటి నీళ్లు పోస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

లోపలి పేజీల్లో..



అడ్డాకుల మండలం కందూరులో మొక్కలు నాటుతున్న గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు

వనపర్తి అంటేనే టక్కున గుర్తొచ్చేది ఎడ్యుకేషన్.. దశాబ్దాల నుంచి విద్యనందించే కుసుమంగా గుర్తింపు పొందింది. ఇక్కడ 1959లోనే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటైంది. అప్పటి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ ఈ కాలేజీని ప్రారంభించిన ఘనత ఉన్నది. రాష్ట్రంలోనే తొలి మత్స్య కళాశాల పెబ్బేరులో 2017లో ప్రారంభమైంది. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉన్నత విద్యకు అడుగులు పడ్డాయి. గతేడాది ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుతో విద్యాహబ్‌గా మారింది. అలాగే అగ్రికల్చర్ మహిళా డిగ్రీ, నర్సింగ్, ఇంజినీరింగ్ కళాశాలతోపాటు ఎన్నో ఇంటర్ జూనియర్ కళాశాలలు వెలిశాయి. ఇక్కడ చక్కని విద్యాబోధన అందుతుండగా, విద్యార్థులు ప్రతిభ చాటుతుండడంతో రాష్ట్రస్థాయిలో పేరు సంపాదించింది. ఇక్కడ చదివేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఇక్కడ చదివిన ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు. దీంతో వనపర్తి పట్టణం విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది.

*- వనపర్తి, జూన్ 19*



వనపర్తిలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల

# విద్యాపర్తి

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే విద్యాహబ్‌గా గుర్తింపు
- 1959లోనే పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు
- పెబ్బేరులో రాష్ట్రంలోనే తొలి మత్స్య కళాశాల
- గతేడాది ప్రారంభమైన ప్రభుత్వ మెడికల్, అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలలు
- ఇక్కడ చదివేందుకు విద్యార్థుల ఆసక్తి
- ఇతర జిల్లాల నుంచి రాక
- ఉన్నత విద్యలో వరించిన ఎన్నో రికార్డులు
- కొత్త విద్యాసంస్థలతో పట్టణానికి కొత్త రూపు

4

## బలవర్ధక ఆహారం

# రాగి జావ



చాగదోణ పాఠశాల

- నేటి నుంచి ప్రభుత్వ బడుల్లో అమలు
- విద్యార్థుల కడుపునింపనున్న అల్పాహారం
- ప్రార్థన కంటే ముందే అందజేత
- ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులు
- నాగర్‌కర్నూల్ జిల్లాలో 69 వేల మంది..
- విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షం

వివరాలు మధ్య పేజీల్లో..